కట్నంకోసం
ఆశపడిన
అతనికొచ్చిన
పీడకల!

# కలవరమాయె

పెదపాటి
నాగేశ్వరరావు
కథ

"ఆ పల్లెటూరి అమ్మాయిని పెళ్లిచేస్కోడం నాకిష్టంలేదు" ఖచ్చితంగా చెప్తోన్న సత్తిపండుకేసి విచిత్రంగా చూసి, బుగ్గలు నొక్కుకుంటూ చెప్పింది పార్వతమ్మ.

"అదేంట్రా అలా అంటావు! వరలక్ష్మి నిన్నుతప్ప వేరెవర్నీ చేసుకోనని భీష్మించుకు కూచుందట. బావ వప్పుకోకపోతే ఏ నుయ్యో, గొయ్యో చూసుకుంటాను తప్ప మరే తల మాసిన వెధవచేతా తాళి కట్టించుకోనని కుండ బద్దలు కొట్టినట్లు చెప్తోందని మీ అనకాపల్లి మామయ్య ఉత్తరం రాశాడుకూడాను"

"కుండలు బద్దలుకొడ్తే ఓ వంద కుండలు కొనిస్తాగానీ... పైసా కట్నం ఇవ్వలేని అనకాపల్లి మామయ్య కూతుర్ని చేస్కోమంగాక చేస్కోను. నా ఫ్రెండ్సంతా లక్షల కట్నాలతో పెళ్లిళ్లు చేసుకుంటుంటే, నేను మాత్రం కట్నంలేని పెళ్లెందుకు చేసుకోవాలి" విసుగ్గా అన్నాడు సత్తిపండు.

"మరయితే నువ్వు... " అంటూ మళ్లీ బుగ్గలు నొక్కుకోబోతున్న తల్లికేసి గాభరాగా చూస్తూ

"అయ్యా అస్తమానం బుగ్గలు నొక్కుకోకే అమ్మా! అసలే నీకు దవడలు లోపలికిపోయాయి. అయినా, నీకు అనకాపల్లి మామయ్యమీద అంత ఇంట్రస్టుంటే ఆ వరలక్ష్మికి నువ్వే సంబంధాలు చూడు. అంతేకానీ..."

"అదికాదురా సత్తిపండూ..."

"అబ్బా! నన్ను సత్తిపండూ అని పిలవద్దని నీకెన్నిసార్లు చెప్పాను. బంగారంలాంటి సత్యప్రసాద్ అనే పేరుండగా" అంటూ



పార్వతమ్మకేసి చిరాగ్గా చూసి,

"అయినా నువ్వెంత చెప్పినా లాభంలేదు. శ్రీకాకుళం సాంబశివరావుగారమ్మాయిని చేసుకుంటే లక్ష రూపాయలు కట్నమొస్తుంది. అనకాపల్లి మామయ్యని మరచిపోయి పొద్దున్నే శ్రీకాకుళం వెళ్లడానికి బయలుదేరు" అంటూ బయటకు అడుగు వెయ్యబోయాడు సత్తిపండు.

''ఒరే! నా మాట వినరా. ఆ వరలక్ష్మికి ఏం తక్కువ. మహాలక్ష్మిలా వుంటుంది.'' అంటూ ఏదో చెప్పబోయిన పార్వతమ్మ కోపంగా చూస్తూ వెనక్కి తిరిగిన సత్తిపండును చూసి ఆగిపోయింది. సత్తిపండు కోపంగా పార్వతమ్మకేసి చూస్తూ ''కచటతప గజడదబ'' అన్నాడు. అవేసి బయటకెళ్లిపోయాడు.

''హు... వీడికి కోపం వచ్చినా, ఆనందం వచ్చినా ఈ వెధవ భాషొకటి... కన్న తల్లినని కూడా చూడకుండా ఆ భాషలో నన్ను ఏమని తిడుతున్నాడో కు(రకుంక'' అనుకుంటూ వెళ్లిపోతున్న సత్తిపండుకేసి ఆశ్చర్యంగా చూస్తూ మరోసారి బుగ్గలు నొక్కుకుందామె.

మంచంమీద పడుకుని సీలింగ్‌కేసి చూస్తున్న సత్తిపండుకి చాలా టెన్షన్‌గా వుంది. 'రేపే శ్రీకాకుళం అమ్మాయిని చూడడానికి వెళ్లేది. ఆ అమ్మాయి ఎలా వుంటుందో... తను వాళ్లకి నచ్చుతాడో, లేదో... లక్ష రూపాయలు కట్నం... తను చేసే ఉద్యోగానికి అంత కట్నం ఎవరూ ఇవ్వరు. ఈ సంబంధం కనుక కుదిరితే తను చాలా అదృష్టవంతుడికిందే లెక్క. ఎలాగైనా ఈ సంబంధం కుదిరేలా చెయ్యిస్వామీ... తిరుపతి వచ్చి నీకు తలనీలాలిస్తాను'' అంటూ ఎదురుగా వున్న వెంకటేశ్వరస్వామికి మనసులోనే మొక్కేస్తున్నాడు.

ఒకపక్కనుంచి మరో పక్కకి వత్తిగిల్లి, గట్టిగా కళ్లుమూసుకున్నాడు సత్తిబాబు. అకస్మాత్తుగా అతనికి వరలక్ష్మి జ్ఞాపకమొచ్చింది. 'వరలక్ష్మికి అన్యాయం చేస్తున్నానా' అనిపించిందో క్షణం. వరలక్ష్మితో అతని అనుభవం కమ్మని కలలాగా కళ్లముందు కదిలింది.

☆ ★ ☆

డ్యూటీనుంచి వచ్చీ రాగానే హాల్లో కూర్చుని బూట్లు విప్పుకుంటూ యథాలాపంగా పక్కకి చూసిన సత్తిపండు గుండె ఒక్కసారిగా లయతప్పింది.

టి.వి. కెదురుగా మోచేతిమీద గడ్డాన్ని ఆన్చి దీక్షగా సినిమా పాటలు చూస్తోందో అమ్మాయి. పట్టుపరికిణీ, జాకెట్‌తో పసుపు రంగు వోణీ వేస్కుని ముద్దబంతిలా వుందా అమ్మాయి. అప్పుడే తలకి స్నానం చేసింది కాబోలు, తలంతా వింజామరలా, వీపంతా పరుచుకుని వుంది. చిన్న సంపెంగ ముక్కు, ఎర్రని తేనెలూరే పెదాలు, మెడకిందుగా అప్పుడప్పుడే వికసిస్తున్నా యవ్వనాలు.

సర్వం మరచి (టాన్స్‌లో వున్నవాడిలా ఆ అమ్మాయికేసే చూస్తూండిపోయిన సత్తిపండు పార్వతమ్మ గొంతు విని ఈ లోకంలోకి వచ్చిపడ్డాడు.

''ఏం(టూ అలా చూస్తున్నావ్! అదెవరనుకుంటున్నావ్. నీ అనకాపల్లి మామయ్య కూతురు. వరలక్ష్మి. వాళ్లమ్మా నాన్నలతో కల్సివచ్చింది. మీ మామయ్య, అత్తా బజార్లో ఏదో పనుందని వెళ్లారు.''

ఆవిడ మాటలతో వులిక్కిపడి సత్తిపండుకేసి చూసిన వరలక్ష్మి సిగ్గుగా నవ్వి లోపలికి పారిపోయింది.

స్వప్న భంగమైనట్లూ, ఆ అమ్మాయి వెళ్లిపోవడంతో గదంతా చీకటైపోయినట్లు

అనిపించి, తల్లివంక చిరాగ్గా చూసి, ఆవిడ చేతిలోని మంచినీళ్లందుకుని తాగుతూ అనుకున్నాడు సత్తిపండు.

"రంభలాంటి మరదలుందన్న మాట తనికి"

☆ ★ ☆

మర్నాడు ఆఫీసుకెళ్లాడన్నమాటేగానీ, అతని మనసంతా వరలక్ష్మి చుట్టూ పరిభ్రమించసాగింది. ఇంట్లోకి పారిపోతూ తనకేసి విసిరిన చూపు మన్మధబాణంలాగా అతని గుండెల్ని తియ్యగా గుచ్చుకున్నట్లుగా అనిపించసాగింది. కళ్లు మూసినా, తెరిచినా... నవ్వుముకంతో అతన్ని కవ్వించసాగింది వరలక్ష్మిరూపం.

నిన్న రాత్రంతా తనని తప్పించుకునే తిరిగిందామె. ఉదయం తను బయల్దేరేవరకూ అసలు కనిపించనేలేదు.

సత్తిపండుకి ఆఫీసులో వుండడం దుర్భరమైపోయింది. ఒంటిగంటవగానే మేనేజరు దగ్గర పర్మిషను తీసుకుని ఇంటికొచ్చేశాడు.

గేటు తీసుకుని లోపలికి నడిచి దగ్గరగా వేసున్న తలుపు తోశాడతను. చప్పుడు లేకుండా తెరుచుకుందది. సోఫాలో కూచుని బూట్లు విప్పి లోపలికి చూశాడు. ఎవరూ లేనట్లుగా ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. పాంటూ, షర్టు విప్పి లుంగీ కట్టుకుని, "అమ్మా వాళ్లంతా పక్కింట్లో కేబుల్ టి.వి సినిమా చూడ్డానికి వెళ్లుంటారు' అనుకుంటూ వచ్చే లోపల స్నానవదీ కానిచ్చి కూచుంటే మంచిది! అనుకుని బాత్రూంకేసి నడిచాడు.

బాత్రూం తలుపు దగ్గరగా వేసి వుంది. చేత్తో తలుపు తోశాడు. 'కిర్రు'మంటూ తలుపు తెరుచుకుంది. లోపలున్న వరలక్ష్మి కెవ్వుమంటూ అరిచింది.

లోపలికి చూసిన అతనికి వెయ్యి ఓల్టుల కరెంటు షాక్ కొట్టినట్లయింది. ఎదురుగా

## డిగ్రీ

"మా అబ్బాయికి డిగ్రీ చదివిన అమ్మాయి కావాలండీ" అన్నాడు అబ్బాయి తండ్రి.

"మీరు భలేవారే. అదెంత భాగ్యం... మా అమ్మాయిచేత ఓమారు ఆ డిగ్రీ పుస్తకాలు చదివిస్తాములెండి" అమాయకంగా చెప్పాడు ఆ అమ్మాయి తండ్రి.

— బి.వి.ఎస్.బాబు (తెనాలి)



పాలరాతి శిల్పంలా... ఒంటిమీద ఏ ఆచ్ఛాదనా లేకుండా ... ముత్యాల్లా మెరుస్తున్న నీటి బొట్లు శరీరంమీద తళతళలాడుతూ... తనకేసి నోరుతెరిచి చూస్తోన్న వరలక్ష్మి. సత్తిపండుకి మెదడు మొద్దుబారిపోయింది. విస్ఫారిత నేత్రాలతో చూస్తూండి పోయాడలా.

ముందుగా తేరుకున్న వరలక్ష్మి గబుక్కున పక్కనే వున్న చీరతీసి వంటికి చుట్టుకుంటూ అతనికేసి భయంగా చూసింది.

"అత్తయ్య, అమ్మ, నాన్న డ్యూటీకెళ్లారు. నువ్వు సినిమాకెళ్లావుగదా... అప్పుడే ఎందుకొచ్చా... ఎవరూ లేరుకదాని... తలుపులెయ్యకుండా ... అమ్మో..." ఒకదానికొకటి సంబంధం లేకుండా ఏదో చెప్పసాగింది. వరలక్ష్మి, అతడికేసి భయంగా చూస్తూ.

సత్తిపండు ఇంకా షాక్‌నుంచి తేరుకోలేదు. బలవంతంగా నోరు పెకిలించుకుని, "గసరబాసి తసికేసిన మసక నసారస" అన్నాడు.

అతనికేసి ఆశ్చర్యంగా చూసి, "ఏంటీ" అంది వరలక్ష్మి.

"తలకాసి మలకసాసి పాసిన తాకి కసాబిస" అన్నాడు. అనేసి వరలక్ష్మికేసి నడిచాడు సత్తిపండు.

భయంగా అతనికేసి చూసి, అతన్ని తప్పించుకుని బయటికెళ్లిపోదామనుకునే లోపలే ఆమె భుజమ్మీద చెయ్యేసి పట్టుకున్నాడతను. అతని ఊపిరి ఆమె బుగ్గలకి వెచ్చగా తగుల్తూంది.

వరలక్ష్మికి కాస్సేపు ఏవీ అర్థంకాలేదు. సత్తిపండు తను రెండు చేతుల్నీ ఆమెచుట్టూ బిగించాడు. అప్పటికే ఆమె చుట్టుకున్న చీర కుప్పలా కిందికి జారిపోయింది. అతను తన చేత్తో నగ్నంగా వున్న ఆమె నడుం భాగాన్ని నిమురుతూ, మరో చేతిని గుండెలమీదికి పోనిచ్చాడు. వరలక్ష్మి కంగారుగా అతడ్ని విడిపించుకోడానికి పెనుగులాడింది. కాని అతను మరింత గట్టిగా ఆమెని పొదివి పట్టుకుని, గుండెలకి హత్తుకుంటూ, పెదాలపై గాఢంగా చుంబించాడు.

"వద్దు బావా..." అంటూ గింజుకుంది

అతను తన పట్టు మరింత బిగిస్తూ, "ఐ లవ్యూ వరలక్ష్మీ... అయ్ లవ్యూ" అంటూ గొణుగుతూ ఆమె శరీరంమీద అందిన చోటల్లా ముద్దులు పెట్టుకోసాగాడు.

వరలక్ష్మి సిగ్గుతో ముదుచుకుపోతూ అతన్ని దూరంగా నెట్టివేయడానికి ప్రయత్నించసాగింది. కానీ, అతని బలంముందు ఆమె శక్తి సరిపోలేదు. అతడి పెదాలు ఆమె పెదాలతో ఆడుకుంటూనే వున్నాయి. మరి కాస్సేపయ్యేసరికి వరలక్ష్మికి నిస్సత్తువ ఆవరించింది. వళ్లంతా గాల్లో తేలిపోతున్నట్లు అనిపించింది. ఇంక అతన్ని ప్రతిఘటించడం మానేసింది. తప్పని మనసులో ఏ మూలో అనిపిస్తున్నా, అప్రయత్నంగా అతని నడుం చుట్టూ చేతులేసి గాఢంగా హత్తుకుంది. ఆమె మనస్సంతా తమకంగానిండిపోయింది.

మరి కాస్సేపయేసరికి వరలక్ష్మి ఏడుస్తూ బట్టలు వేసుకుని ఇంట్లోకి పరుగెత్తింది. గాభరాగా ఆమెకేసి చూసి అతనుకూడా ఆమె వెనకాలే గదిలోకొచ్చాడు.

అతను లోపలికొచ్చేసరికి మంచంమీద కూర్చుని ఏడుస్తుందామె. ఆమె దగ్గరగా నడిచి, ఆమె పక్కనే మోకాళ్లమీద కూర్చుంటూ "ఏడవకు లక్ష్మీ. ఎలాగూ మనం

పెళ్లిచేసుకోబోయేవాళ్లమేకదా.. నేను నిన్ను తప్ప మరెవర్నీ పెళ్లిచేస్కోనుగా'' అన్నాడు.

కళ్లనీళ్ల పరికిణీతో తుడుచుకుని, అతని కేసి అనుమానంగా చూస్తూ, ''మరి... మరి నువ్వు కట్నం లేకుండా పెళ్లి చేస్కోనని మీ అమ్మతో చెప్పావటగా, మా నాన్నసలు కట్నమే ఇవ్వలేదు'' అంది వరలక్ష్మి అమాయకంగా కళ్లు తిప్పుతూ.

''పిచ్చిదానా... నువ్వే నాకు కోటి రూపాయల కట్నం. వేరే కట్నమెందుకు నాకు'' అన్న సత్తిపండు కేసి ఆనందంగా చూస్తూ చటుక్కున అతని తలని వంచి పెదాలపై ముద్దు పెట్టుకుంది వరలక్ష్మి.

''భరనభభరవ... మసజసతతగ'' అన్నాడు సత్తిపండు అస్పష్టంగా.

కిలకిలా నవ్వింది వరలక్ష్మి.

☆ ★ ☆

అప్పటివరకూ గతమంతా సినిమా రీలులా కళ్లముందు కదిలేసరికి, అతని మనస్సు వరలక్ష్మిపట్ల సానుభూతి ఒకవేపు... లక్షరూపాయలకట్నంవంక ఆశ ఒకవేపు కలవరపెడ్తుంటే ఎటూ తేల్చుకోలేక... ఆలోచిస్తూనే నిద్రలోకి జారిపోయాడు సత్తిపండు.


☆ ★ ☆

మర్నాడుదయాన్నే తల్లితోనూ, మధ్యవర్తి శంకర్రావుతోనూ కల్సి శ్రీకాకుళం వెళ్లాడు సత్తిపండు.

హాల్లో కూర్చుని, పెళ్లికూతురు తండ్రితో తన వివరాలు చెప్తూ వాళ్లు పెట్టిన స్వీట్లు తినడం పూర్తయ్యాయక, ''అమ్మాయిని తీసుకురండి'' శంకర్రావు చెప్పాడు, పెళ్లికూతురు తండ్రితో.

అతని మాటలు పూర్తికాకముందే... ఆ హాలంతా ఒక్కసారిగా భూకంపం వచ్చినట్లు చిన్నగా కంపించింది. ''ఏవిటా? అని ఆలోచించే లోపల ఇద్దరు భారీకాయాల్తో వున్న స్త్రీలొచ్చి సత్తిపండు, పార్వతమ్మలు కూచున్న సోఫాకి ఎదురుగా వున్న సోఫాలో కూచున్నారు.

## బిలియర్డ్స్



రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్ వారు సింగపూర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అంతవరకూ జపాన్‌వారికి బిలియర్డ్స్ ఆట తెలియదు. బ్రిటిష్‌వారు సింగపూర్‌లో వదిలి వెళ్లిన బిలియర్డ్స్ టేబుల్స్ చాలా ఎత్తుగా వుండడంతో, జపాన్‌వారు ఆ టేబుల్ ఎత్తులో ఆరు అంగుళాలవరకూ తగ్గించారు. ప్రస్తుతం జపాన్‌లో బిలియర్డ్స్ ఆట బాగా పేరు పొందింది. ఇప్పుడు వారికి పొట్టి టేబుల్స్ అక్కరలేదు. వాళ్లు పొడుగయ్యారు.

— కొడిమెల శ్రీరామమూర్తి

వాళ్లకేసి ఒకసారి చూసి 'పెళ్లికూతురు తరపు పెద్దలు కాబోలు' అనుకుంటూ తలతిప్పుకున్నాడతను. 'ఇంత లావుగా వుంటానికి వీళ్లేం తింటారో' అనుకుని ఆశ్చర్య పోయాడతను.

''అమ్మాయిని సరిగా చూడు బాబూ'' అన్నాడు పెళ్లికూతురి తండ్రి. 'ఇంకా పెళ్లికూతుర్ని తీసుకురాకుండా సరిగ్గా చూడు' అంటాడేమిటి, అనుకుని కిసుక్కున నవ్వి, ఆమాటే చెప్పాడాయనతో.

ఆయనకూడా ఫక్కున నవ్వేసి ''ఎంత మాటన్నావుబాబూ! ఆ ఇద్దరిలో ఎర్రచీర కట్టుకున్న అమ్మాయే పెళ్లికూతురు'' అన్నాడు.

ఆయన చూపించిన వేపు చూశాడు సత్తిపండు.

నల్లగా లావుగా... తలనుంచి కాళ్లవరకు ఒకే సైజుతో, ఎర్రచీరలో అమ్మవారిలా వుందావిడ. ఆవిడని పెళ్లికూతురు అమ్మమ్మ అంటే నమ్ముతారుగానీ పెళ్లికూతురంటే ఏ వెధవా నమ్మడు.

ఆవిడ్ని చూసి అదిరిపడ్డాడు సత్తిపండు. పెళ్లికూతురంటే బాపూ బొమ్మలాగా సన్నగా, నాజూగ్గా, అందంగా, మెరుపుతీగలా వుంటుందనుకున్న అతని ఊహలు పేకమేడల్లా కూలిపోయాయి. శంకర్రావుకేసి పళ్లు కొరుకుతూ చూశాడు.

అతను చిన్నగా నవ్వి ''లక్ష రూపాయలు కట్నం మరి'' అన్నాడు.

సత్తిపండుకి కోపం నసాళానికంటింది.

''కసాబిస మసాకస'' అన్నాడు. అంతవరకూ వీళ్లవంక బుగ్గలు నొక్కుకుంటూ చూస్తున్న పార్వతమ్మ రః సంబంధం సత్తిపండుకి నచ్చలేదని తెలియగానే ఆనందంగా నిట్టూర్చి ''వరలక్ష్మీ! దేముడనేవాడున్నాడే'' అనుకుంది మనసులో.

ఇవేమీ పట్టించుకోకుండా శంకర్రావు ఆమెని అడిగాడు.

''నీ పేరేంటమ్మా?''

''నారాయణమ్మ... ఉహూ ... వసంతసేన'' ఎవరిదో మగగొంతు అరిచింది కీచుమంటూ.

శంకర్రావు పెళ్లికూతురి తండ్రికేసి చూసి —

''మీరుండండీ... అమ్మాయిని చెప్పనివ్వండి'' అన్నాడు.

ఎర్రచీర పక్కనున్న మరొకావిడ కిసుక్కున నవ్వి, ''ఆ చెప్పింది పెళ్లికూతురే!'' అంది. అయోమయంగా ఆవిడకేసి చూశాడు శంకర్రావు. ''ఆడవాళ్లలోకూడా ఇంత భయంకరమైన గొంతున్న వాళ్లుంటారా?'' అనుకున్నాడు మనసులోనే.

ఇదంతా చూస్తోన్న సత్తిపండుకి కోపవెక్కువైపోయింది.

''వాలి వల్లన పోదు హత్తైన గుడిమండిగా'' అన్నాడు పళ్లు కొరుకుతూ, చిన్నగా శంకర్రావుకి మాత్రమే వినిపించేలా.

''ఇంతకీ అమ్మాకి నచ్చినట్లేనా'' అడిగాడు పెళ్లికూతురి తండ్రి.

''నచ్చలేదహో...'' గట్టిగా అరిచేద్దామనుకున్నాడు సత్తిపండు. అంతలోనే అతనికి శంకర్రావుచెప్పిన విషయం గుర్తుకొచ్చింది.

''ఒకవేళ అమ్మాయి నీకు నచ్చకపోతే వాళ్లెదురుగా నచ్చలేదని చెప్పకు. ఇంతకుముందో పెళ్లికొడుకు అలా నచ్చలేదని చెప్పగానే

, ఆ అమ్మాయి లోపలకెళ్ళి ఉరేసుకుంది. ఆ గొడవలోంచి బయటపడేసరికి మా తల్ప్రాణం తోకకొచ్చింది. అందుకని... వచ్చిపోయినా వచ్చిందని చెప్పు... ఆ తర్వాత మమ్మారు వచ్చి వచ్చలేదని ఉత్తరం రాసేద్దాం''

పెళ్ళికూతురు తండ్రి సత్తిపండుకేసి ఆతృతగా చూస్తున్నాడు. పరీక్ష పోతుందని తెల్సికూడా పేపర్లో తన నెంబరు కనిపిస్తుందేమోనని ఆశగా చూస్తోన్న విద్యార్థిలా.

"వచ్చిందండీ... బాగా వచ్చింది. ఇంటికెళ్ళాక మిగతా విషయాలు ఉత్తరం రాస్తాం'' గబగబా చెప్పేశాడు సత్తిపండు.

పార్వతమ్మ ఆశ్చర్యంగా సత్తిపండుకేసి చూసి బుగ్గలు నొక్కుకుంది.

పెళ్ళికూతురి తండ్రి ధామంటూ కిందపడిపోయాడు. లోపల్నుంచి ఎవరిదో ఆడగొంతు. 'లక్ష రూపాలయట కట్నం మరి... ఎందుకు వచ్చదూ' వినిపించింది సత్తిపండుకి.

అక్కడ్నుంచీ ఇంటికొచ్చేసి, 'అమ్మాయి వచ్చలేదంటూ ఉత్తరం రాసేశాడు సత్తిపండు.

రెండు రోజులు పోయాక ఒక పోలీస్ ఇన్స్పెక్టరూ, ఒక కానిస్టేబుల్, పెళ్ళికూతురు తండ్రి కల్సి సత్తిపండు ఇంటికొచ్చారు.

"మిమ్మల్ని అరెస్టుచేస్తున్నాం'' అన్నాడు. అక్కడేవున్న శంకర్రావు, పార్వతమ్మలతో.

గాభరా పడిపోయారిద్దరూ.

"ఏంటిసార్. ఎందుకని'' అడిగారిద్దరూ.

"మొన్న మీరు వీళ్ళమ్మాయిని చూసి, ముందుగా వచ్చిందని చెప్పి, కట్నం అడ్వాన్సు అదీ తీసుకుని.... తర్వాత వచ్చలేదని ఉత్తరం రాశారటగా. ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకుంది ఈ విషయాలన్నీ ఉత్తరంలో రాసి, తన చావుకి మీరే కారణం అంటూ కూడా రాసింది. అందుకని...'' చెప్పాడు ఎస్.ఐ.

అప్పుడే అక్కడికొచ్చిన సత్తిపండుకి విషయం చెప్పాడు శంకర్రావు. అయోమయంగా ఎస్సైకేసి చూసి,

"ఎన్న చేటా... చంబల్ గంబా... తడికి మటసాపి'' అన్నాడు సత్తిపండు.

"ఏరా దొంగవాకొడకా... ఇంత చేసింది చాలక ఇంకా అర్థంకాని భాషలో నన్ను తిడ్తావురా'' అంటూ లాఠీతో అతని నడుం మీద బాదాడు ఇన్స్పెక్టర్.

"అమ్మో'' అంటూ బాధగా అరిచాడు సత్తిపండు.

పార్వతమ్మ గబగబా పరుగెత్తుకొచ్చి నిద్రలో కలవరిస్తున్న సత్తిపండు ముఖంమీద నీళ్ళుజల్లి అతని పక్కనే కూర్చుని "ఏంట్రా ... ఏమయింది'' అంటూ గట్టిగా కుదిపింది.

అప్పటికి సత్తిపండుకి మెలకువ వచ్చింది. భయంభయంగా చుట్టూ చూసి, అదంతా కలేనని అతనికి అర్థమై... గ్లాసుతో మంచినీళ్ల గటగటా తాగేశాడు.

భయంతో వంటికి పట్టిన చెమట తుడుచుకుంటూ, "అమ్మో! మనం శ్రీకాకుళం వెళ్లద్దే అమ్మా. కట్నం లేకపోతే పోయే. వరలక్ష్మినే చేసుకుంటాను. రేపు అవకాపల్లిమామయ్యగారింటికే వెళ్దాం'' అన్నాడు సత్తిబాబు. సంతోషంగాతలూపింది.

☆ ★ ☆